ఆకాశవాణి : హైదరాబాద్ కేంద్రం

జాతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 28.03.2024 సమయం: 1810 గంటలు

ముఖ్యాంశాలు

1. మహబూబ్ నగర్ స్థానిక సంస్థల శాసనమండలి నియోజకవర్గానికి జరుగుతున్న ఉప ఎన్నిక పోలింగ్ ఈరోజు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య ప్రశాంతంగా ముగిసింది.
2. రాష్ట్రంలో అక్రమ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై సిబిఐ దర్యాప్తు జరిపించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని రాజ్యసభ సభ్యుడు, భారతీయ జనతా పార్టీ నాయకుడు డాక్టర్ లక్ష్మణ్ డిమాండ్ చేశారు.
3. మౌలిక సదుపాయాలు, నిర్మాణ పనులకు సంబంధించిన ప్రాజెక్టులన్నీ పర్యావరణ హితంగా, సాంప్రదాయ ఇంధనం పొదుపు చేసే విధంగా వుండాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉద్ఘాటించారు.
4. తెలంగాణ లోక్ సభ ఎన్నికల సందర్భంగా అక్రమ నగదు ఆభరణాల తరలింపును అరికట్టేందుకు, పర్యవేక్షించేందుకు ఒక కంట్రోల్ రూమ్ ను ఆదాయపు పన్ను శాఖ ఏర్పాటు చేసింది.

BY-ELECTION

మహబూబ్ నగర్ స్థానిక సంస్థల శాసనమండలి నియోజకవర్గానికి జరుగుతున్న ఉప ఎన్నిక పోలింగ్ ఈరోజు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య ప్రశాంతంగా ముగిసింది. శాసనమండలి సభ్యుడు నారాయణరెడ్డి కల్వకుర్తి శాసనసభా నియోజకవర్గం నుంచి ఎమ్.ఎల్.ఏగా గెలుపొంది, తన శాసన మండలి సభ్యత్వానికి రాజీనామా చేసిన కారణంగా ఈ ఉప ఎన్నిక జరిగింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొడంగల్ లో ఈ మధ్యాహ్నం తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ ఎమ్మెల్సీ స్థానానికి కాంగ్రెస్ పార్టీ తరఫు నుంచి ఎం. జీవన్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నుంచి నవీన్ కుమార్ రెడ్డి, మరో స్వతంత్ర అభ్యర్థి పోటీ పడుతున్నారు. ఈ ఎన్నికలకు సంబంధించిన ఓట్ల లెక్కింపు ఏప్రిల్ 2వ తేదీన జరుగుతుంది. కాగా, మహబూబ్ నగర్ స్థానిక సంస్థల నియోజకవర్గ శాసన మండలి ఉప ఎన్నిక పోలింగ్ సందర్భంగా నియోజకవర్గ పరిధిలో ఏర్పాటు చేసిన 10 పోలింగ్ కేంద్రాలలో 1439 మంది ఓటర్ లకు గాను 1437 మంది ఓటర్ లు (99.86%,) ఓటు హక్కు వినియోగించుకున్నారు. మహబూబ్ నగర్ ఎం.పి.డి. ఓ కార్యాలయం లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రం లో మొత్తం 245 మంది కి 245 మంది ఓటర్ లు 100 శాతం పోలింగ్ నమోదు అయింది.

STRINGER/MBBN

LAXMAN

మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖరరావు పాలనా కాలంలో నిర్దేశించిన వ్యక్తులే లక్ష్యంగా పోలీసులచేత జరిపిన అక్రమ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై సిబిఐ దర్యాప్తు జరిపించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని రాజ్యసభ సభ్యుడు, భారతీయ జనతా పార్టీ జాతీయ ఓబిసి మోర్చా అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మణ్ డిమాండ్ చేశారు. ఈ చర్యలో పాల్గొన్న, వెనక వున్న వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈరోజు హైదరాబాద్ లో డాక్టర్

లక్ష్మణ్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ... నిజాలను బయటకు తెచ్చే నైతిక బాధ్యత ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఉందని, ఆయన ఇప్పుడు జరుగుతున్న దర్యాప్తును రాబోయే ఎన్నికల కోసం ప్రచార అస్త్రంగా వినియోగించుకోకుండా, తన నిజాయితీని ప్రజల ముందు నిరూపించుకోవాలని అన్నారు. ఈ మొత్తం వ్యవహారంలో ఇజ్రాయిల్ దేశ ఉపకరణాలు వాడిన కారణంగా సి.బి.ఐ చేత దర్యాప్తు చేయించాలని ఆయన కోరారు. కొంతమంది పోలీసు అధికారులు ఈ వ్యవహారంలో బెదిరించి నగదు వసూలు చేయడం, బెదిరింపులకు పాల్పడటం వంటివి నేర తీవ్రతను తెలియజేస్తున్నాయన్నారు.

SDP

PREZ – INFRASTRUCTURE

మౌలిక సదుపాయాలు, నిర్మాణ పనులకు సంబంధించిన ప్రాజెక్టులన్నీ పర్యావరణ హితంగా, సాంప్రదాయ ఇంధనం పొదుపు చేసే ప్రభావంతంగా వినియోగించే విధంగా వుండాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉద్ఘాటించారు. ఈరోజు రాష్ట్రపతి భవన్ లో జరిగిన సమావేశంలో సెంట్రల్ పబ్లిక్ వర్క్స్ డిపార్ట్ మెంట్ – CPWD కి చెందిన అసిస్టెంట్ ఎడ్యుక్యూటివ్ ఇంజనీర్స్ గ్రూప్ ని ఉద్దేశించి ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... భవనాలు, రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాలు స్థిరమైనవిగా, ఇంధనాన్ని ప్రభావంతంగా వినియోగించేవిగా పర్యావరణ హితంగా వుండాలని కోరారు. ఇంజనీర్లు వారి మార్గంలో నూతన విధానాలను అన్వేషిస్తూ వుండాలని, అప్పుడే వారు కొత్తగా తలెత్తే సమస్యలకు ప్రభావవంతంగా పరిష్కారాలు కనుగొనగలరని అన్నారు. యువ ఇంజనీర్లు ఒంటరిగా పనిచేయడం కన్నా, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని, పరస్పర సహకారంతో పని చేయాలని రాష్ట్రపతి కోరారు.

NSD

TEJAS-MK1A

తేలికపాటి యుద్ధ విమానం TEJAS-MK1A బెంగుళూరులోని హిందుస్తాన్ ఎరోనాటిక్స్ లిమిటెడ్ నుండి తన మొదటి గగనయానాన్ని పూర్తి చేసింది. ఎల్.సి.ఏ విభాగంలోని అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన ఈ MK1A విమానాలు అధునాతన ఎలక్ట్రానిక్ రాడార్, వార్ ఫేర్, కమ్యూనికేషన్ వ్యవస్థలు, యుద్ధ సామర్ధ్యాలు కలిగి వున్నాయి. వీటితో పాటు ఏక్టీవ్ ఎలక్ట్రానిక్స్ స్కాన్డ్ యారే రాడర్, ఎలక్ట్రానిక్స్ వార్ ఫేర్సు, దృష్టి గోచరితకు మించి పని చేసే క్షిపణులు గాలిలోనే ఇంధనాన్ని నింపుకొనే సౌకర్యాలను కలిగి వున్నాయి.

NSD

NTA-JEE

నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (NTA) ఈ సంవత్సరం JEE మెయిన్స్ పరీక్ష రెండవ సెషన్‌కు హాజరయ్యే దరఖాస్తుదారులకు పరీక్షా నగరాన్ని కేటాయించడం కోసం ముందస్తు సమాచారం జారీ చేసింది. జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ (JEE) మెయిన్స్ రెండవ సెషన్ ఏప్రిల్ 4 నుండి ఏప్రిల్ 12 వరకు దేశం బయట ఉన్న ఇరవై రెండు నగరాలతో సహా దేశవ్యాప్తంగా 319 నగరాల్లోని వివిధ కేంద్రాలలో ప్రతిరోజు రెండు షిఫ్టుల్లో పరీక్షలు జరుగుతాయి.

NSD

AIBEA

2024లో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో బ్యాంకు రుణాల ఎగవేతదారులను పోటీ చేయకుండా నిషేధించాలని ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ కు అఖిల భారత బ్యాంకు ఉద్యోగుల సంఘం – AIBEA విజ్ఞప్తి చేసింది. రుణ ఎగవేతదారుల జాబితాను భారతీయ రిజర్వ్ బ్యాంకు బహిరంగంగా ప్రచురించడానికి వీలుగా ఆర్.బి.ఐ చట్టాన్ని సవరించాలని, రుణ ఎగవేతను నేరంగా పరిగణించి, ఎగవేతదారులపై కఠిన చర్యలు

తీసుకోవాలని ప్రధాన ఎన్నికల అధికారికి రాసిన లేఖలో ఆ సంఘం ప్రధాన కార్యదర్శి సి.హెచ్.వెంకటాచలం డిమాండ్ చేశారు. ప్రతి ఏటా ఇలాంటి భారీ మొండి బకాయిలు మాఫీ అవుతుండటం వల్ల బ్యాంకుల లాభాలు భారీగా పడిపోతున్నాయని అన్నారు. ఎగవేతదారులు ఎన్నికల్లో పోటీ చేయకుండా ఎన్నికల సంఘం నిషేధించాలని వెంకటాచలం కోరారు.

PN

ఎలక్షన్ వాచ్ కమిటీ

వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేయాలని సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ ఛైర్మెన్ డా. బొమ్మర బోయిన కేశవులు అన్నారు... సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ ఆధ్వర్యంలో నల్లగొండలో నిర్వహించిన ఓటరు చైతన్య కార్యక్రమంలో భాగంగా నల్గొండలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల నుంచి పెద్ద గడియారం సెంటర్ వరకు మహిళలు, విద్యార్థినులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం అయిన భారతదేశంలో కులం, మత, లింగభేదం తేడా లేకుండా రాజ్యాంగం అందరికీ సమానంగా ఓటు హక్కును కల్పించిందనీ చెప్పారు.

పిటిసి, నల్లగొండ జిల్లా

CONTROL ROOM

తెలంగాణ లోక్ సభ ఎన్నికల సందర్భంగా అక్రమ నగదు ఆభరణాల తరలింపును అరికట్టేందుకు, పర్యవేక్షించేందుకు 24 గంటలూ పనిచేసే ఒక కంట్రోల్ రూమ్ ను హైదరాబాద్ లోని ఆదాయపు పన్ను శాఖ ఏర్పాటు చేసింది. తెలంగాణలో మే 13న లోక్ సభ ఎన్నికలు

జరగనున్నాయి. ఈ కంట్రోల్ రూమ్ వారంలో ఏడు రోజులు, 24 గంటల పాటు పనిచేస్తుందని ఆదాయపు పన్ను శాఖ ఈరోజు విడుదల చేసిన ప్రకటనలో తెలియజేసింది. అక్రమ నగదు ఆభరణాల తరలింపు, పంపకం లాంటి వాటికి సంబంధించిన ఫిర్యాదులను టోల్ ఫ్రీ నెంబర్ 1800 425 1788, ల్యాండ్ లైన్ నెంబర్ 040-23426201, 23426202, వాట్సాప్ నెంబర్ 918688701400 లకు ఫోన్ ద్వారా గానీ, క్లీన్ తెలంగాణ ఎలక్షన్స్ ఎట్ ఇన్ కమ్ టాక్స్ డాట్ జి.వో.వి డాట్ ఇన్ కి ఈమెయిల్ ద్వారా గానీ సమాచారాన్ని అందించవచ్చు.

PIB

భవన నిర్మాణాలకు అనుమతులు

ప్రభుత్వ నిబంధనల మేరకు లే అవుట్, భవన నిర్మాణాలకు అనుమతులు మంజూరు చేయాలనీ నిర్మల్ జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని పట్టణ, మండల, గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ లే అవుట్, భవన నిర్మాణాలకు అనుమతులు మంజూరు చేయాలనీ ఆదేశించారు.

PTC Nirmal district

తెలంగాణ ఆకాంక్ష

తెలంగాణ ఆకాంక్ష నెరవేరాలంటే రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి అన్నారు. జగిత్యాలలో ఇందిరాభవన్ లో వివేక్ కుమారుడు వంశీ తో కలిసి మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు.

పీటీసీ జగిత్యాల జిల్లా

కామారెడ్డి  వరి ధాన్యం

కామారెడ్డి జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్లు సజావుగా నిర్వహించాలని,, కామారెడ్డి జిల్లా జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్రమోహన్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రాల్లో తప్పనిసరిగా టెంట్లు, తాగు నీరు, విద్యుత్ వసతి కల్పించాలని, టార్పాలిన్లు, ప్యాడీ క్లీనర్లు, తూకం వేసే యంత్రాలు అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు.

పిటిసి, రాజన్న సిరిసిల్ల జిల్లా



**PREZ – INFRASTRUCTURE:** President Droupadi Murmu has emphasized that the infrastructure and construction projects should be made climate-friendly and energy-efficient. Addressing a group of Assistant Executive Engineers of Central Public Works Department, CPWD, at Rashtrapati Bhavan today, the President said buildings, roads and other infrastructure should be sustainable, energy-efficient and environment-friendly. The President added that the engineers should be innovative in their approach so that they can effectively deal with emerging challenges. The President asked young engineers to not work in silos but adopt a collaborative, forward-looking and technology-driven approach. NSD 9

**AIBEA:** All India Bank Employees' Association (AIBEA) appealed to the Chief Election Commissioner (CEC) Rajiv Kumar to debar the bank loan defaulters from contesting the general elections 2024. In a letter to Rajiv Kumar today, AIBEA General Secretary Ch Venkatachalam said the Association have been demanding that the RBI Act should be amended to enable the list of loan defaulters to be publicly published by the RBI and stern action should be taken against loan defaulters and be termed as criminal offence. He said because of such huge bad